# ఘనంగా 3వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

**తేది:21.06.2017**

ద్రావిడ విశ్వవిద్యాలయంలో 3వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఘనంగా వేడుకలను నిర్వహించారు. బుధవారం వర్సిటీ ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ ఆధ్వర్యంలో ఉదయం 7.30 గంటలకు వర్సిటీ సిబ్బందితో కలిసి యోగాసనాలు వేశారు. యోగాచార్య గోపీనాథ్ వర్సిటీలో సిబ్బందిచే యోగాసనాలు వేయించారు. 10.30 గంటలకు వర్సిటీలోని ఎమెనో భవనంలో యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి కుప్పం నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల నుండి వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు హాజరయ్యారు. వీరితో పాటు కుప్పం నుంచి ఉత్సాహవంతమైన మహిళలు సైతం పాల్గొనగా... యోగాకు సంబంధించిన యోగాసనాలపై అగాహన కల్పించి, యోగా దినోత్సవం ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ మాట్లాడుతూ... ప్రస్తుత ప్రపంచంలో ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు మంచి వాతావరణం , కాలుష్య రహిత వాతావరణం వుండాలన్నారు. యోగాసనాలు ప్రతి రోజూ చేస్తుంటే ఏ ఆరోగ్య సమస్య లేకుండా జీవితాన్ని గడపవచ్చన్నారు. తన గురువు జి.గోవింద రెడ్డి గారు 86 సంవత్సరాలు వయస్సులో కూడా యోగాసనాలు వేస్తూ వచ్చే నెలలో చైనాలో వయో వృద్ధుల సమావేశాలకు వెళ్తున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో యోగా నిర్వాహకులు ఆచార్య పెంచలయ్య వివిధ రకాల యోగాసనాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమాల్లోద్రావిడ విశ్వవిద్యాలయం బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




DR DIAN UN SITY
RINIVASAVANAM,KUPPAM, 517426,CHITTO
ternationa f Yoga (IDY) C ons, 21.06.201




DRAVIDIAN UNIVERS
SRINIVASAVANAM, KUPPAM, 517426, CHITTOOR , DIST. (A.P.)
3rd International Day of Yoga (IDY) Celebratio


DRAVIDIAN UNIVERSITY
Celebrations, 21.06.2017